

# ఏయూ లుక్స్

తెలుగు మాస పత్రిక

ఆంధ్ర విశ్వవిద్యాలయం, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్

ANDHRA UNIVERSITY
Accredited by NAAC With 'A' Grade
ISO 9001:2015 Certified

aulooks@andhrauniversity.edu.in
aulooks.vizag@gmail.com

ఫోన్ : 0891 - 2844000

April 2020

Chief Patron : Prof. P.V.G.D. Prasad Reddy | Publisher : Prof. V.Krishna Mohan | సంపుటి : 1 | సంచిక : 10 | పేజీలు : 2


## సీఎం సహాయనిధికి..

# ఏయూ రూ.91.48 లక్షలు విరాళం



### ఎంపీ విజయసాయిరెడ్డికి అందజేసిన వీసీ ప్రసాదరెడ్డి

**ఏయూన్యూస్, ఏప్రిల్;** ఏయూ ఉద్యోగులు తమ ఒకరోజు వేతనాన్ని ముఖ్యమంత్రి సహాయనిధికి అందజేశారు. ఈమేరకు రూ.91,48,975ను ఎంపీ వి. విజయసాయిరెడ్డికి ఏయూ వీసీ ఆచార్య పివిజిడి ప్రసాదరెడ్డి అందజేశారు. ఆదివారం ఎంపీని కలిసి నిధులకు సంబంధించిన చెక్కు అందజేశారు. విపత్కర సమయంలో వర్సిటీ తరపున తమవంతు సహాయాన్ని అందించడం జరిగిందని వీసీ ప్రసాదరెడ్డి వివరించారు. ప్రభుత్వం కరోనా నియంత్రణకు పటిష్టంగా పనిచేస్తోందని, వర్సిటీ పరంగా అవసరమైన పూర్తి సహాయ సహకారాలను అందించడం జరుగుతోందన్నారు. ప్రపంచ విపత్తుగా మారిన కరోనాను ఎదుర్కొవడానికి అందరూ సహకారం అందించాలని ఎంపీ వి. విజయసాయిరెడ్డి సూచించారు. వర్సిటీ తరపున 91.48 లక్షల నిధులను అందించడం మంచి పరిణామమన్నారు. వర్సిటీ అధికారలు, ఉద్యోగులు ఎంతో సదుద్దేశంతో మంచి నిర్ణయం తీసుకుని నిధులను అందించారన్నారు. కార్యక్రమంలో వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్ పాల్గొన్నారు.

# సామాజిక దూరమే కరోనాకు విరుగుడు

### – ప్రజలు నిత్యం అప్రమత్తంగా ఉండాలి. – ఎయు అకడమిక్ అఫైర్స్ డీన్ ఆచార్య వెంకటరావు



**ఏయూన్యూస్, ఏప్రిల్;** కరోనా రోజురోజుకి విజృంభిస్తున్న నేపథ్యంలో ప్రజలు సామాజిక దూరం తప్పక పాటించాలని ఆంధ్రాయూనివర్సిటీలోని అకడమిక్ అఫైర్స్ డీన్ ఆచార్య కె. వెంకటరావు ఎ సూచించారు. ఈ మేరకు ఆయన మంగళవారం ఏయూలో మాట్లాడుతూ మాయదారి మహమ్మారి విజృంభిస్తున్న తరుణంలో ప్రజలు మరింత అవగాహనతో మెలగాలని కోరారు. ఈ విషయంలో ప్రజలు ఎంత అప్రమత్తంగా ఉంటేనే అంత మేలు జరుగుతుందన్నారు. ఇప్పటివరకూ దీనికి సంబంధించిన మందులు పూర్తిగా కనుగోలేదని, ఈ నేపథ్యంలో ప్రతిఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని పిలుపునిచ్చారు. ప్రపంచ దేశాలు దీని బారిన పడి అల్లాడిపోతున్నాయని, దీంతో మన ప్రధాని నరేంద్రమోదీ, ముఖ్యమంత్రి జగన్మో హన్రెడ్డిల సూచనల మేరకు లాక్ డౌన్ ను విధిగా పాటించాలన్నారు. ఈ సమ యంలో ప్రజలకు కొంతమేర అవాంతరాలు వస్తున్న మాట వాస్తవమే అయినప్పటికీ భావితరాల భద్రతను దృష్టిలో ఉంచుకుని కొన్ని కఠిన మైన నిర్ణయాలు తీసుకొనక తప్పదని పేర్కొన్నారు. పేదప్రజలకు, విద్యార్థులకు ప్రభుత్వం ఇప్పటికే కొండంత అండగా ఉందని చెప్పారు. ముఖ్యంగా రేషన్ సరుకులను మూడు విడతలుగా అందించడమే ఎంతో హర్షించదగ్గ పరిణామంగా పేర్కొన్నారు. ముఖ్యమంత్రి సహాయనిధికి అందరూ విధిగా విరాళాలిచ్చి ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ సాధనలో భాగస్వాములు కావాలని సూచించారు. సాంకేతిక పరంగా ఎంతో ప్రగతిలో ఉన్న అమెరికా, ఇటలీ, ఫ్రాన్స్, ఇంగ్లాండ్ తదితర దేశాలు సైతం కరోనా ధాటికి విలవిల్లాడుతున్నాయని గుర్తుచేశారు. విపత్తుల సమయంలో ప్రజలు ఎంతో మనోధైర్యంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ప్రజావగాహనే కరోనాకు శ్రీ విరుగుడు మందుగా ఎయు అకడమిక్ అఫైర్స్




## మానసిక సమస్యలకు పరిష్కారం

**యూన్యూస్, ఏప్రిల్;** కోవిడ్ – 19 సంక్షోభం నేపధ్యంలో ప్రపంచ వ్యాప్తంగా ప్రజల్లో మాన సిక సమస్యలు పెరిగే అవకాశం ఉం దని ఏయూ సైకాలజీ విభాగాధిపతి ఆచార్య ఎం.వి.ఆర్. రాజు అన్నారు. శుక్రవారం ఉదయం విభాగంలో ఆయన మీడియాతో మాట్లాడారు. కరోనా వైరస్ సోకిన వారు, వారి కుటుంబ సభ్యులు, ఆచార్య రాజు వ్యాధి నయమైన వారు, వీరికి చికిత్స అందిస్తున్నవారు, పారిశుధ్య కార్మికులు, వైద్యులు, వైద్య సిబ్బందికి మనోధైర్యాన్ని అందించే దిశగా అవసరమైన కౌన్సెలింగ్ అందిస్తామని తెలిపారు. తనతో పాటు 26 మంది సైకాలజిస్టులు తెలుగు, ఇంగ్లిష్, హిందీ భాషల్లో సేవలు అందించడానికి సిద్ధంగా ఉన్నార న్నారు. కరోనా వైరస్ వ్యాప్తి నేప ఎ ధ్యంలో ప్రజల్లో అభద్రతా భావం, భయం, ఆందోళన, వత్తిడి పెరిగిపోతున్నాయన్నారు. కౌన్సెలింగ్తో మానసిక సమస్యలు ఉత్పన్నం కాకుండా నియంత్రించడం సాధ్యపడుతుంద న్నారు. ఇతర వివరాలకు 9393101813 నంబరులో సంప్రదించాలని సూచించారు.



# ఎయులోని ప్లాటినం జూబ్లీ అతిథి గృహంలో క్వారంటైన్ సేవలు

**ఏయూన్యూస్, ఏప్రిల్;** కరోనా రక్కసి విలయతాండవం చేస్తున్న నేపథ్యలో జిల్లా ఉన్నతాధికారులు ముందే మేల్కొంటున్నారు. దీనిలో భాగంగా నగరంలోని వివిధ కళాశాలలకు చెందిన వసతి గృహాలను ఇప్పటికే పరిశీలించినట్టు సమాచారం. కరోనా విపత్తు కఠినంగా విరుచుకుపడుతున్న నేపథ్యంలో నగరంలోని పేరొందిన కళాశాలల వసతి గృహాలను క్వారంటైన్, ఐసోలేషన్ సేవలకు తీసుకోబోతున్నట్టు సమాచారం. ఢిల్లీ సమావేశానికి వెళ్లి వచ్చిన ఆంధ్రుల్లో ఇప్పటికే అనేకమందికి కరోనా సోకవడంతో ఇంకా అనేక కేసులు నమోదు అయ్యే సూచనలున్నట్టు అధికారులు పేర్కొంటున్నారు. ఈ నేపథ్యం లో ఆంధ్రా యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వి. కృష్ణమోహన్ జిల్లా ఉన్నతాధి కారులు సంప్రదింపులు చేస్తున్నట్టు తెలిసింది. విశ్వసనీయ సమాచారం మేరకు వర్సిటీలోని ప్లాటినం జూబ్లీ అతిథిగృహం, రంజనీ గెస్ట్ హౌస్, ఉత్తర, దక్షిణ క్యాంపస్ లలో ఉన్న రెండు ఆసుపత్రులు, గాంధీభవన్ లో క్వారంటైన్, ఐసోలేషన్ సేవలకు వినియోగించుకోవచ్చని ఎయు అధికారులు సమ్మతం తెలిపినట్టు తెలిసింది. అంతేకాకుండా కరోనా బాధితులు మరింత పెరిగిన నేపథ్యంలో ఏ సమయంలోనైనా జిల్లా ఉన్నతాధికారులు ఎయులోని మహారాణిపేటలో ఉన్న మహిళా వసతిగృహం, మద్దిలపాలెం రోడ్డులోని ఇంజనీరింగ్ కళాశాల వసతి గృహాలను వినియోగించుకునే వీలున్నట్టు సమాచారం. ప్రస్తుతానికి అయితే అంత అవసరం లేదన్నట్టు సమాచారం. ఇప్పటి పలు స్వచ్ఛంద సంస్థల వసతి గృహాలతో పాటు మిగతా కొన్నింటిని వైద్యసే వలు అందుబాటులో సులువుగా ఉండేవాటిని జిల్లా ఉన్నతాధికారులు ఇప్పటికే గుర్తించినట్టు సమాచారం. ఏదిఏమైనా కరోనా మరింత విలయతాండం చేసేముందు గానే ప్రజలు నిరంతరం అప్రమత్తంగా ఉంటేనే ఎంతో మేలు చేకూరుతోంది.



# బడుగుల ఆశాజ్యోతి జ్యోతీరావుపూలే

**ఏయూన్యూస్, ఏప్రిల్;** బడుగుల ఆశాజ్యోతి జ్యోతిరావుపూలే అని ఆంధ్రాయూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య ప్రసాదరెడ్డి కొనియాడారు. మహాత్మా పూలే 193వ జయంతి వేడుకలు ఆంధ్రాయూనివర్సిటీలో శనివారం ఘనంగా నిర్వహించారు. వర్సిటీలోని పూలే విగ్రహానికి విసి ఆచార్య ప్రసాదరెడ్డి పూలమాల వేసి ఆయన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా విసి మాట్లాడుతూ దేశంలో బాలికల కోసం 1848లోనే మొట్టమొదటి సారిగా పాఠశాలను స్థాపించారన్నారు. విద్యావ్యాప్తికి చుక్కానిగా పేర్కొనే హంటర్ కమిషన్ ను ఏర్పాటు చేయడంలో పూలే కీలక పాత్ర పోషించారని చెప్పారు. భారతదేశంలో స్త్రీల కోసం, వారి అభ్యుదయం కోసం పోరాడిన మొట్టమొదటి సామాజిక సంఘసంస్కర్త పూలే అని శ్లాఘించారు. గర్భిణీలకు 1864లో బాలహత్యప్రతిబంధక గృహంను స్థాపించి వారికి అండగా నిలిచారన్నారు. తెలుగువారితో పూలేకు ఎంతో ఆత్మీయ అనుబంధం ఉందని గుర్తుచేశారు. పూలే రాసిన గ్రంథాల్లో బాగా ప్రసిద్ధమైనవి గులాంగిరి ( బానిసత్వం ) ని ప్రచురణ చేసింది తెలుగువారైన వెంకయ్యే అని పేర్కొన్నారు. గాంధీజీ కంటే ముందే వేలాదిమంది మధ్యలో మహాత్మా బిరుదును అందుకున్న గొప్ప దార్శనికులు జ్యోతీరావ్ పూలేగా అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో సిఎంఆర్ అధినేత మావూరి వెంకటరమణ, ఎయు రెక్టార్ ఆచార్య సిహెచ్. రత్నం, రిజిస్ట్రార్ కృష్ణమోహన్, ఆచార్యులు కె.జాన్, టి. షారోన్ రాజు, డాక్టర్ ప్రదీప్, రవిరాజు, పరిశోధకులు పీతాని ప్రసాద్, ఎస్.వెంకట్, ఆరేటి మహేష్, పట్నాయక్, శ్యాంసుందర్ నాయుడు, రామస్వామి, భరణి, డాక్టర్ ముసుగు ప్రసాద్, డాక్టర్ సంజీవరావు, డాక్టర్ సురేంద్ర, డాక్టర్ మోహన్ బాబు, డాక్టర్ ఆశాకిరణ్, డాక్టర్ శ్యాంసుందర్ శేషు, డాక్టర్ ఎం. సురేష్మనన్, డాక్టర్ వెంకటనాయుడు తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా మావూరి వెంకటరమణ సాయంతో మాస్క్ లు, శానిటైజర్లు విసి ప్రసాదరెడ్డి చేతుల మీదుగా పంపిణీచేశారు.



# ఇంజనీరింగ్ విద్యార్థులకు ఆన్లైన్లో పాఠాలు

## ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పేరి శ్రీనివాసరావు

**ఏయూన్యూస్, ఏప్రిల్;**
కరోనా రక్కసి రోజురోజుకీ విజృంభించడంతో దీనిప్రభావం విద్యావ్యవస్థపై కూడా పడింది. లాక్డౌన్ ప్రారంభం నుంచే ఆంధ్రా యూని వర్సిటీకి సెలవులు ఇచ్చేశారు. ఇంకేముంది విద్యార్థులు తమ సొంత ఊళ్లకు వెళ్లిపోయారు. అయితే ఇక్కడే ఓ చిక్కు వచ్చిపడింది. సంబంధిత విద్యార్థులకు సిల బస్లు కొంత పెండింగ్లో ఉండిపోయాయి. ఈ నేప థ్యంలో ఆంధ్రాయూని వర్సిటీలోని ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పేరి శ్రీనివాసరావు. వినూత్నంగా ఆలోచించి ఉన్నతాధికారుల సూచనల మేరకు ఆన్లైన్లో పాఠాల బోధన మొదలుపెట్టారు. ఇప్పటికే ఆయా విభాగాల వారీగా పాఠాలు రిగ్యులర్ తరగతి గదుల్లో ఎంతవరకు అయ్యాయి? ఇంకా పెండింగ్ ఉన్న పాఠ్యాంశాలపై పర్యవేక్షణ చేసి పెండింగ్ పాఠాలు బోధించేందుకు ఆయా విభాగాల అధ్యాపకులను సమాయత్తం చేశారు. దీని ప్రకారంగా 2,3 ఏడాది చదువుతున్న ఇంజనీరింగ్ విద్యార్డులకు తొలుత దీన్ని అమలు చేశారు. ఎందుకంటే నాలుగో ఏడాది విద్యార్థులకు 5 ఫీల్డువర్కు ఉంటుంది. విద్యార్థులకు అకడమిక్ న్యాయం చేసేందుకు గాను ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పేరి శ్రీనివాసరావు తొలుత ఇంపార్టస్ ఆన్లైన్ ఎడ్యుకేషనల్ టూల్ అధికారులను సంప్రదించారు. దీనిద్వారా 100 మందికి పైగా విద్యార్థులకు సంబంధిత ఆచార్యుడు క్లాస్చెప్పే వెసులుబాటు ఉంటుంది. ఆచార్యుడు తన ల్యాప్టాప్ క్లాస్ చెబుతుంటే విద్యార్థులు తమ ల్యాప్టాప్కి, మొబైల్ ఫోన్లో గానీ పాఠాలు వినడంతోపాటు, దాన్ని రికార్డు చేసుకునే సదుపాయం ఉంటుంది. ఇంపార్టస్ విధానం నిర్వాహకులు దీన్ని ఉచి తంగానే అందిస్తున్నారు. లాక్డౌన్ పూర్తి అయ్యేవరకు దీన్ని వారు మనకు ఉచితంగా అందిస్తున్నారు. మరో విధానం జూమ్ యాప్ ద్వారా విద్యార్థులకు తరగతులు నిర్వహిస్తున్నారు. దీని ద్వారా తక్కువ మంది విద్యార్థులు అంటే సుమారు 25 మంది లోపు విద్యార్థులకు ఒకేసారి పాఠాలు బోధించే వెసులుబాటు ఉంటుంది. మెకానికల్, సివిల్, ఎలక్ట్రికల్, కంప్యూటర్సైన్స్ తదితర విభాగాల ఆచార్యులు ఆన్లైన్లో పాఠాలను విద్యార్థులకు బోధిస్తున్నారు. దీని వలన విద్యార్థులకు ఎంతో 1 మేలు చేకూరుతోంది. కరోనా సమయంలో కాలయాపన కాకుండా ఉండేందుకు ఈ విధానం ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది. ఇంజనీరింగ్ ప్రథమ సంవత్సరం విద్యార్థులకు కూడా ఈ విధానంలో పాఠాలు చెప్పించేందుకు ప్రయత్నాలు కొనసాగిస్తున్నామని, లాక్ డౌన్ పొడిగిస్తే మరలా ఆన్లైన్ పాఠాలు చెప్పే విధానంను పొడిగిస్తామని, విద్యార్థుల సంక్షేమమే ముఖ్యమని ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పేరి శ్రీనివాసరావు పేర్కొన్నారు.

Chief Patron Prof. P.V.G.D. Prasada Reddy, Publisher Prof V. Krishna Mohan, Chief Advisor Prof James Stephen, Technical Adviser D.Sivakumar Reddy,
Editorial Team Dr. Challa Rama Krishna, Prof. D.Lalitha Bhaskari, Dr. T.Vijaya Lakshmi, Mr. V.V.S.V Narasimham,
Dr. Ch. Satyanarayana, Andhra University South Campus, Visakhapatnam, Andhra Pradesh, India, Pin: 530 003, Phone : 0891-284422